## క్లుప్తంగా

### ముత్యాలమ్మ జాతర ప్రారంభం



ముత్యాలమ్మ అమ్మవారు

విజయనగరం టౌన్: ముత్యాలమ్మ 71వ జాతర మహోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 9వ తేదీ వరకు నాలుగురోజుల పాటు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ముత్యమాంబ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు మద్దాల భాస్కరరావు తెలిపారు. భక్తులు అమ్మవారికి పసుపు, కుంకుమలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పిళ్లా విజయకుమార్, అవనాపు విక్రమ్, విజయ్ అమ్మవారిని దర్శించుకున్నారు. 9వ తేదీన అనుపోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

### పదో తరగతి ఎంతో కీలకం..



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

విజయనగరం పూల్‌బాగ్: ప్రతి విద్యార్థికీ పదో తరగతి ఎంతో కీలకమని పాఠశాలల పర్యవేక్షణ అధికారి శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలో కామాక్షినగర్ వద్ద ఉన్న శ్రీచైతన్య పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏకాగ్రతతో చదివి పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, పాఠశాల డీన్లు జామి చిన్న, త్రినాథనాయుడు పాల్గొన్నారు.

### వాకర్స్ క్లబ్‌లతో మేలు



మాట్లాడుతున్న సాయికృష్ణ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాసరావు

విజయనగరం: వాకర్స్ క్లబ్బులు సమాజానికి ఎంతో మేలు చేస్తున్నాయని డిస్ట్రిక్ట్ -102 గవర్నర్ కర్రోతు సత్యం అన్నారు. అయ్యన్నపేట నల్లమారమ్మ ఆలయం దగ్గరలో ఉన్న ఓ లేఅవుట్‌లో శ్రీసాయికృష్ణా వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు చెల్లూరి శ్రీనివాసరావు (సీహెచ్ రమణ) అధ్యక్షతన ఆదివారం క్లబ్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సత్యం మాట్లాడుతూ, వాకర్స్ క్లబ్బులు సేవలందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాయని చెప్పారు. క్లబ్ అధ్యక్షుడు చెల్లూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ, క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో బాలాజీ, తోష్నివాలా, ప్రగతి, ఫ్రెండ్స్, అంజనీపుత్ర వాకర్స్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడారు. కార్యక్రమంలో కోట్ల సత్యనారాయణ, జి. గోవిందరావు, వై.నలమారాజు, డాక్టర్ ఎ.ఎస్. ప్రకాశరావు, ఎ.తిరుపతిరావు, ఎడ్ల గణేష్, ఆర్‌సీహెచ్ అప్పలనాయుడు, నాలుగెస్సల రాజు, కృష్ణంరాజు, టి.చిరంజీవిరావు, ఐ.రామరాజు, ఈపు విజయ్ కుమార్, పప్పు విశ్వనాథం, శ్రీనివాసరెడ్డి, డి.సన్యాసిరాజు, తదితరులు పాల్గొన్నారు.

### మహిళలకు జాబ్‌మేళా రేపు

చీపురుపల్లి: పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాల జవహర్ నాలెడ్జ్ సెంటర్(జేకేసీ) ఆధ్వర్యంలో క్యాడ్‌బరీ ఇండియా లిమిటెడ్ పరిశ్రమ ఈనెల 7న మహిళల కోసం జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.కృష్ణాజీ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. కళాశాలలోని సెమినార్ హాల్‌లో ఉదయం 9 గంటలకు జాబ్‌మేళా ప్రారంభం కానుందని, 18 ఏళ్ల నుంచి 21 ఏళ్లలోపు కలిగి, ఇంటర్మీడియట్ ఏకకాలంలో ఉత్తీర్ణత సాధించి డిగ్రీ వరకు చదువుకున్న యువతులు అర్హులని పేర్కొన్నారు.

### ఘనంగా పశలమ్మ తీర్థం

శృంగవరపుకోట: మండలంలోని ధర్మవరం గ్రామదేవత పశలమ్మ తల్లి తీర్థమహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ గాలి సన్యాసయ్య తదితర గ్రామపెద్దల ఆధ్వర్యంలో అమ్మవారి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నసమారాధన నిర్వహించారు. పలుసాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

**ముగిసిన గొల్లపేరంటాలమ్మ జాతర**

చీపురుపల్లి రూరల్: మండలంలోని మెట్టపల్లి గ్రామంలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన గొల్ల పేరంటాలమ్మ జాతర ఆదివారంతో ముగిసింది. ఆఖరి రోజు అమ్మవారిని గ్రామంతో పాటు చుట్టు పక్క గ్రామాలకు చెందిన భక్తులు, జెడ్పీటీసీ దంపతులు వలిరెడ్డి శిరీష, శ్రీనివాసనాయుడు దర్శించుకున్నారు.

**నేడు ఆంజనేయస్వామి తీర్థం**

జామి: మండలంలోని గొడికొమ్ము గ్రామంలో పంచముఖ ఆంజనేయస్వామి తీర్థం సోమవారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. స్వామివారికి విశేష పూజలు చేయనున్నామని, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్యం

- భోగాపురం ప్రభుత్వ ఆస్పత్రికి మహర్దశ
- ఎమ్మెల్యే చొరవతో మారుతున్న ఆస్పత్రి రూపురేఖలు
- 30 పడకల స్థాయి నుంచి 50కి పెంపు
- రూ.3.12 కోట్లతో నూతన భవన నిర్మాణాలు



చివరి దశకు చేరుకున్న ఆస్పత్రి భవనం



ఆస్పత్రి భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎంపీ బెల్లాన, ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ పెనుమత్స (ఫైల్)

భోగాపురం: పేదలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రభుత్వాస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆస్పత్రుల స్థాయిని పెంచి పేదలకు అండగా నిలిచారు. ఇందులో భాగంగానే భోగాపురం ప్రభుత్వాస్పత్రిని 30 పడకల నుంచి 50 పడకల స్థాయికి పెంచారు. 2021 నవంబర్ 27న ఆస్పత్రి భవన నిర్మాణానికి ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష‌బాబు శంకుస్థాపన చేశారు. రూ.3.12 కోట్లతో చేపట్టిన నిర్మాణ పనులు చురుగ్గా సాగుతూ ప్రస్తుతం చివరి దశకు చేరుకున్నాయి. ఆస్పత్రి నిర్మాణం పూర్తయితే పేదలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుతాయాని నియోజకవర్గ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**రోజుకు 300 మందికి ఓపీ సేవలు**

ఆస్పత్రిలో ప్రస్తుతం రోజుకు సుమారు 250 మంది రోగులు ఓపీలో వైద్యసేవలు పొందుతున్నారు. ప్రతి శుక్రవారం గర్భిణులకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఐసీటీసీ సెంటర్‌లో హెచ్‌ఐవీ బాధితులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తున్నారు. ఆస్పత్రి 50 పడకల స్థాయికి చేరుకుంటే చిన్న పిల్లలు, గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుంది. ఈ నియోజకవర్గం ఎక్కువగా జాతీయ రహదారికి అనుకొని ఉండడంతో చాలా మంది రోడ్డు ప్రమాదాల బారినపడి సరైన సమయంలో అత్యవసర చికిత్స అందక ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ విషయాన్ని పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఎమ్మెల్యే అప్పట్లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో సభ ద్వారా సమస్యను సీఎం జగన్ మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో సీహెచ్‌సీకి ట్రామాకేర్ సెంటర్‌ను మంజూరు చేశారు. ప్రస్తుతం ఎమ్మెల్యే చొరవతో ఆస్పత్రి అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతూ నిర్మాణాలు చివరి దశకు చేరుకున్నాయి.

**ఇబ్బందులుండవు...**

వివిధ వ్యాధులతో ఆస్పత్రికి వచ్చే రోగులు చాలీచాలని పడకలతో ఇబ్బంది పడుతున్నారు. పడకలు 50కి పెంచడంతో ఇకపై రోగులకు ఇబ్బందులుండవు. కొత్త భవనాలు అందుబాటులోకి వస్తే రోగులకు మరింత మెరుగైన సేవలందించే అవకాశం ఉంటుంది.

– పి.సునీల్,
సీహెచ్‌సీ వైద్యాధికారి భోగాపురం

# నేటి నుంచి పైడితల్లి, కనకదుర్గ అమ్మవార్ల జాతర

- లక్షలాదిగా తరలిరానున్న భక్తులు



పోలిపల్లి పైడితల్లి



భోగాపురం కనకదుర్గమ్మతల్లి



కనకదుర్గ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన టెంట్లు

భోగాపురం: పోలిపల్లి పైడితల్లి, భోగాపురం కనకదుర్గమ్మతల్లి అమ్మవార్ల జాతరలు సోమవారం నుంచి మూడు రోజుల నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను ఆలయ కమిటీ సభ్యులు పూర్తి చేశారు. భక్తులు అమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా ఆలయాల వద్ద క్యూలైన్లు ఏర్పాటు చేశారు. సుదూర ప్రాంతాల భక్తులు ఇప్పటికే ఆలయాల వద్దకు చేరుకున్నారు. అమ్మవార్లను దర్శించుకుని, తలనీలాలు చెల్లించి బోనాలు సమర్పించుకుంటారు. జాతర ప్రాంతాలు దుకాణాలు, సర్కస్‌లు, బొమ్మల దుకాణాలతో కళకళలాడుతున్నాయి. ఆలాగే ప్రధాన రహదారులు, ఆలయ ప్రాంతాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఏస్పీ దీపికాపాటిల్ ఆదేశాల మేరకు సీఐ కేకేవీ విజయనాథ్, ఎస్సై కృష్ణమూర్తి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# కుట్టు శిక్షణార్థులకు ధ్రువపత్రాల పంపిణీ




ధ్రువపత్రాలతో కుట్టు శిక్షణార్థులు

విజయనగరం అర్బన్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ధీర ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ నేర్చుకున్న అభ్యర్థులకు ఆదివారం స్థానిక గాజులరేగ సీతం ఇంజినీరింగ్ కళాశాలలో ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. ధీర ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, చైర్మన్ డాక్టర్ బొత్స సందీప్ అధ్యక్షతన జరిగిన పంపిణీ కార్యక్రమంలో మాజీ ఎంపీ డాక్టర్ బొత్స ఝాన్సీలక్ష్మి, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, సత్య విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు, ఫౌండేషన్ డైరెక్టర్ పూజిత, ప్రోగ్రాం మేనేజర్ చక్రధర్, ఎం.రవికుమార్, పీడీ మహేష్, సీఎస్‌ఓ సత్యనారాయణ, సీతం కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మానవ మనుగడకు మహిళే ఆధారం



ఉత్తమ మహిళను సత్కరిస్తున్న నిర్వాహకులు

విజయనగరం: మానవ మనుగడకు మహిళే ఆధారమని కుసుమంచి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కుసుమంచి సుబ్బారావు అన్నారు. ఆదివారం ఉదయం స్థానికజీయర్ కాంప్లెక్స్‌లో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయనగరం జిల్లా శాఖ, కుసుమంచి ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన మహిళా దినోత్సవంలో ఆయన మాట్లాడుతూ తల్లిగా, చెల్లిగా, అనురాగవల్లిగా పురుషుని జీవితంలో ప్రతి మలుపులో మహిళ కీలకపాత్ర పోషిస్తోందన్నారు. ఏపీ గ్రంథాలయ సంఘం మహిళా విభాగం జిల్లా కార్యదర్శి గిరిజా ప్రసన్న మాట్లాడుతూ, స్త్రీలు పూజించే ప్రదేశంలో దేవతలు కొలువైయుంటారని తెలిపారు. అనంతరం వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలు డాక్టర్ స్వప్నహైందవి, డాక్టర్ బి. రాధికా రాణి, ఊహా మహంతి, ఉషాకామేశ్వరి, పద్మ, పద్మజలను సత్కరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంఘ జిల్లా అధ్యక్షుడు గురుప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

### అవగాహన తప్పనిసరి

పూసపాటిరేగ: సమాచారహక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిఉండాలని సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షుడు గేదెల శ్రీరామ్మూర్తి అన్నారు. ఆదివారం స్థానిక పంచాయతీ కార్యాలయం సమీపంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్థాయి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, స్థానిక సంస్థలను బలోపేతం చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించవచ్చన్నారు. కార్యక్రమంలో పూసపాటిరేగ సర్పంచ్ టి.సీతారాం, విజ్జపు కిరణ్, జి. నాగిరెడ్డి, కె. వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న గాత్ర కచేరి



గాత్రకచేరీ నిర్వహిస్తున్న గంటి సరోజ

విజయనగరం టౌన్: ఫ్రెండ్స్ ఫైనార్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కొత్తపేట బుక్కావీధిలో ఉన్న ఆర్యసోమయాజుల కాశీపతిరావు స్మారక భవనంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన గంటి సరోజ (భిలాయ్) గాత్ర కచేరీ ఆద్యంతం ఆహూతులను అలరించింది. మృదంగంపై వి.అప్పలస్వామి, వయోలిన్‌పై సరస్వతి, కంజీర్‌పై డాక్టర్ మండపాక రవి సహకరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ధవళ సర్వేశ్వరరావు, డాక్టర్ ఎ.గోపాలరావు, దూసి శివరాం, దేవరాజు గోపాలకృష్ణ, టి.మహేశ్వరరావు, ఆడిటర్ రాంజీ, తదితరులు పాల్గొన్నారు.

# నగర పంచాయతీలో పందుల మృత్యువాత

- ఐదు రోజుల్లో నాలుగు వందలకు పైగా పందులు మృతి
- అంతు తెలియని వ్యాధితో మృతి చెందుతున్న పరిస్థితి




జరజాపుపేటలో మృతిచెందిన పందులు

నెల్లిమర్ల: నగర పంచాయతీలో పందులు మృత్యువాత పడుతున్నాయి. నెల్లిమర్ల, జరజాపుపేట ప్రాంతాల్లో ఎక్కడబడితే అక్కడే పందుల కళేబరాలు దర్శనమిస్తున్నాయి. ఐదు రోజుల్లో 400కి పైగా మృతి చెందాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఒక్క జరజాపుపేట ప్రాంతంలోనే 200కి పైగా పందులు మృత్యువాత పడ్డాయి. అంతు తెలియని వ్యాధితో పందులు మృత్యువాత పడుతుండడంతో పట్టణవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో పందుల కళేబరాలు రోజుల తరబడి ఉండిపోవడంతో దుర్గంధం వెదజల్లుతోందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. విజయనగరానికి చెందిన కొంతమంది వ్యక్తులు నెల్లిమర్ల పట్టణానికి పందులు తీసుకువచ్చి పెంచుతున్న విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే స్థానికుల సమాచారం మేరకు పారిశుధ్య కార్మికులు ఎప్పటికప్పుడు మృతిచెందిన పందులను డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. అక్కడ గోతులు తీసి, వాటిని పూడ్చిపెడుతున్నారు. ఈ విషయాన్ని నగరపంచాయతీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ బి. శ్రీనివాసరావు వద్ద ప్రస్తావించగా పట్టణంలో కొన్ని రోజులుగా వందల సంఖ్యలో పందులు మృత్యువాత పడుతున్నాయని చెప్పారు. అంతు తెలియని వ్యాధితోనే చనిపోతున్నాయన్నారు. స్థానికుల సమాచారం మేరకు మృతి చెందిన పందులను ఎప్పటికప్పుడు డంపింగ్‌యార్డుకు తరలించి, పాతి పెడుతున్నామని తెలిపారు.

# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

- ఏపీ శాసనసభా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి
- సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా ప్రచారం



విజయనగరం: ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



విజయనగరం: 11వ డివిజన్‌లో సుధాకర్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న మేయర్ విజయలక్ష్మి



నెల్లిమర్ల రూరల్: పట్టభద్రులకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ పెనుమత్స, తదితరులు



పూసపాటిరేగ: మాట్లాడుతున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, తదితరులు



నెల్లిమర్ల: ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ సంతోష్‌కుమార్, తదితరులు



విజయనగరం: ప్రచారం చేస్తున్న అవనాపు దంపతులు



నెల్లిమర్ల రూరల్: కొండవెలగాడలో పట్టభద్రులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

విజయనగరం: రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పాలనను చూసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి కోరారు. ఈనెల 13న జరగనున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ విజయం చేకూర్చాలని పట్టభద్రులకు ఆయన అభ్యర్థించారు. ఈ మేరకు నగరంలోని 5వ డివిజన్ బాబామెట్ట ప్రాంతంలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గాదం మురళి, శ్యామ్, కేఏపీ రాజు (శివ), రమేష్, నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

**11వ డివిజన్‌లో మేయర్ ప్రచారం..**

నగరంలోని 11వ డివిజన్‌లో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా ఓటు వేయాలని అభ్యర్థించారు. ఆమె వెంట వెంపడాపు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

**సీఎం జగన్ పాలన సువర్ణధ్యాయం**

నెల్లిమర్ల రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన ఓ సువర్ణధ్యాయమని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు అన్నారు. మండలంలోని మొయిదలో పట్టభద్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇటీవల విశాఖలో నిర్వహించిన ఏపీ గ్లోబల్ సమ్మిట్ విజయవంతమైందన్నారు. లక్షల కోట్ల రూపాయల పెట్టుబడుల వల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో పట్టభద్రులు సమయస్ఫూర్తితో వ్యవహరించి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, నగర పంచాయతీ చైర్మన్ బంగారు సరోజని, డీసీసీబీ వైస్‌చైర్మన్ చనమల్లు వెంకటరమణ, నేతలు చిక్కాల సాంబశివరావు, సముద్రపు రామారావు, రేగాన శ్రీనివాసరావు, కారుకొండ కృష్ణ, పెనుమత్స సంతోష్‌బాబు, పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠం, తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధికే మద్దతు..**

నెల్లిమర్ల రూరల్: అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తూ..అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ఇస్తామని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడుకు కొండవెలగాడ గ్రామానికి చెందిన పట్టభద్రులు స్పష్టం చేశారు. మండలంలోని కొండవెలగాడ, గుంపాం, చంద్రంపేట, బూరాడ పేట, పారసాం, తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

**జోరుగా ప్రచారం**

నెల్లిమర్ల: నగర పంచాయతీలోని పలు వార్డుల్లో వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేపట్టారు. 11వ వార్డులో కౌన్సిలర్ చిక్కాల సంతోష్‌కుమార్, పార్టీ జేసీఎస్ కన్వీనర్ మజ్జి గణేష్, సచివాలయం కన్వీనర్ రవ్వా నాగేంద్రవర్మ, తదితరులు నేరుగా ఓటర్లను కలిసి వైఎస్సార్‌సీపీ బలపరిచిన సీతంరాజు సుధాకర్‌కు ఓటు వేయాలని కోరారు. అలాగే 2, 3 వార్డుల్లో కౌన్సిలర్లు మొయిద శ్రీనివాసరావు, పైల భారతి, వార్డు కన్వీనర్ పైల మురళి, తదితరులు ప్రచారం చేపట్టారు. థామస్‌పేటలో సచివాలయ కన్వీనర్లు పైల చిరంజీవి, మధు, తదితరులు ప్రచారం నిర్వహించారు.

**అఖండ విజయాన్ని అందించండి**

విజయనగరం: సీతంరాజు సుధాకర్‌కు అఖండ మెజార్టీ చేకూర్చాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు అవనాపు విక్రమ్, ఉమ్మడి విజయనగరం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వారు నగరంలోని పలువురు పట్టభద్రులను కలిసి సీతంరాజుకు ఓటెయ్యాలని కోరారు. వారివెంట వైఎస్సార్‌సీపీ నాయకులు వంకర గురుమూర్తి, ముని లక్ష్మణరావు, కృష్ణంరాజు, మద్దిల అప్పలనాయుడు, ఎర్నింటి నర్సింగరావు, వంక అప్పలరాజు, సిరిసెట్టి పైడిరాజు, కొప్పుల రాము, మడిగంటి ప్రకాష్, తెళ్లంసెట్టి ముత్యాలు, ఖాదర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

**గెలుపే లక్ష్యం..**

పూసపాటిరేగ: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీతంరాజు సుధాకర్ గెలుపే అందరి లక్ష్యం కావాలని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పట్టభద్రులతో సమావేశం నిర్వహించి, సీతంరాజుకు మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, మహంతి జనార్దనరావు, మహంతి శ్రీనివాసరావు, పి.లక్ష్మీనారాయణ, అల్లాడ రమేష్, ఎస్.సత్యనారాయణరాజు, మహంతి లక్ష్మణరావు, దాడిశెట్టి త్రినాథరావు, టొంపల సీతారాం, గుజ్జు సురేష్‌రెడ్డి, గాబు సూరప్పన్నరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.